మెరుగైన సేవలు అందించాలి

- వైద్యులు సమయపాలన పాటించాలి
- పాలమూరు కలెక్టర్ విజయేందిర బోయి

ఐసీయూ వార్డును తనిఖీ చేస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్, జూలై 3 : జిల్లా ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. బుధవారం ప్రభుత్వ జనరల్ దవాఖానకు ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు విభాగాలను కలియ తిరిగి వైద్యులతో మాట్లాడారు. బయోమెట్రిక్ విధానం పర్యవేక్షణపై ఆరా తీయగా.. ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ విధానం ద్వారా సిబ్బంది హాజరును నమోదు చేస్తున్నట్లు సూపరింటెండెంట్ వివరించారు. గైనకాలజీకి వస్తున్న కేసులపై ఆ విభాగధిపతి రాధను అడిగి తెలుసుకున్నారు. 450 బెడ్‌లు ఉండగా రోగుల సంఖ్య పెరిగిందని, పారిశుధ్యం, సెక్యూరిటీ సిబ్బందిని పెంచాలని కలెక్టర్‌ను కోరారు. దవాఖానలో అవసరమైన సదుపాయాల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని సూపరింటెండెంట్‌ను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట దవాఖాన సూపరింటెండెంట్ జీవన్, ఆర్ఎంవోలు దుర్గ, శిరీష, భాస్కర్‌నాయక్, సీహెచ్ఎ రాములునాయక్ ఉన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

మహ్మదాబాద్, జూలై 3 : ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేలా అధికారులు పనిచేయాలని కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. బుధవారం తాసీల్దార్ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధరణి పనితీరు, పెండింగ్ ఫైల్స్‌ను పరిశీలించారు. అనంతరం బాలుర ఉన్నత పాఠశాలలో టెన్త్ విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ తిరుపతయ్య, డిప్యూటీ తాసీల్దార్ శేఖర్, ఆర్ఐ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ధరణి కేసులను పరిష్కరించాలి

నవాబ్‌పేట, జూలై 3 : ధరణి పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయాన్ని కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. భూ సమస్యల పరిష్కారానికి వచ్చిన రైతులతో మాట్లాడారు. అనంతరం పీహెచ్‌సీని పరిశీలించి రోగులకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. కార్యక్రమంలో తాసీల్దార్ నాన్యానాయక్, వైద్యాధికారి నరేశ్‌చంద్ర, ఆర్ఐ కిరణ్‌కుమార్ ఉన్నారు.

మహిళల సంక్షేమమే ధ్యేయం

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

చెక్కులు పొందిన లబ్ధిదారులతో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 3 : మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో హన్వాడ మండలంలోని 14 గ్రామాలకు చెందిన 58మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం పాలమూరు మున్సిపాలిటీలో నిర్వహించిన వార్డు ఆఫీసర్స్ రివ్యూ మీటింగ్‌కు హాజరై మాట్లాడారు. వార్డుల్లోని సమస్యలను పరిష్కరించేందుకు వార్డు అధికారులు కృషి చేయాలన్నారు. మున్సిపాలిటీలోని సమస్య పరిష్కారానికి ఇప్పటికే రూ.కోట్ల టెండర్లు పూర్తి చేశామని తెలిపారు. వన మహోత్సవంలో లక్ష మొక్కలను నాటేందుకు ప్రణాళికలు పూర్తి చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి వెల్లడించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్‌తో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. రెండు నెలల్లోనే జాబ్ క్యాలెండర్‌ను ప్రకటిస్తామని చెప్పారు. కార్యక్రమాల్లో తాసీల్దార్ కిష్టానాయక్, యాదయ్య, బెహనర్, మహేందర్, కృష్ణయ్య, సుధాకర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు తలెత్తొద్దు

- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల టౌన్, జూలై 3 : పట్టణంలోని వందపడకల దవాఖానను ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడిన అనంతరం వైద్యులు, విద్యుత్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. మౌలిక వసతులు, విద్యుత్ సమస్యలపై ఆరా తీశారు. దవాఖానలో మరోసారి విద్యుత్ సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్వరలోనే కొత్త సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ సోమశేఖర్, వైద్యులు, విద్యుత్ అధికారులున్నారు. అనంతరం అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగుల రహిత దినోత్సవం సందర్భంగా ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో జనపనార బ్యాగులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

గ్రామాల అభివృద్ధి కృషి..

బాలానగర్, జూలై 3 : పల్లెలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పెద్దబాయితండా, మన్యగూడతండాల్లో గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325755

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రజాశ్రేయస్సుకు పాటుపడాలి

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

ఎంపీపీ శేఖర్‌రెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

భూత్పూర్, జూలై 3 : ప్రజలు మనపై నమ్మకంతో ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ మంచి పనులు చేయాలని, చేసిన మంచే ఎప్పటికీ గుర్తుంటుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం భూత్పూర్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో మండల పరిషత్ అధ్యక్షుడు శేఖర్‌రెడ్డితోపాటు జెడ్పీటీసీ, ఎంపీటీసీల పదవి ముగింపు సందర్భంగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు సాయిలు, నిర్మల, రమణి, పద్మమ్మ, వెంకటేశ్వరమ్మ, పుల్లయ్య, ఊషన్న, సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నవీన్‌గౌడ్, గోవర్ధన్‌గౌడ్, విజయ్, హర్యానాయక్, రాంరెడ్డి, సంజీవరెడ్డి, వెంకట్‌నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సభ్యులకు సన్మానం..

మూసాపేట(అడ్డాకుల), జూలై 3 : అడ్డాకుల ఎంపీపీ నాగార్జునరెడ్డితోపాటు, ఎంపీటీసీ సభ్యులను బుధవారం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాధిక, ఎంపీటీసీలు రంగన్నగౌడ్, గణేశ్, శకుంతల, అనిత, చంద్రయ్య, శాంతమ్మ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎంపీటీసీలకు సన్మానం..

ఎంపీటీసీల పదవీకాలం ముగియడంతో బుధవారం అడ్డాకుల మండలంలోని ఎంపీటీసీలను జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రంగన్నగౌడ్, గణేశ్, అనిత, శాంతమ్మ, మండల కోఆప్షన్ సభ్యుడు ఖాజాగోరి, రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

గండీడ్‌లో..

గండీడ్, జూలై 3 : ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడాన్ని అదృష్టంగా భావిస్తున్నట్లు జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ మాధవి అన్నారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీకాలం ముగియడంతో బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులను అధికారులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు శాలువాలు, పూలదండలతో సన్మానించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ ఈశ్వరయ్యగౌడ్, ఎంపీడీవో దేవన్న, ప్రత్యేక అధికారి ఛత్రునాయక్ పాల్గొన్నారు.

సేవ చేయడమే గొప్పవరం..

దేవరకద్ర, జూలై 3 : ప్రజలకు సేవ చేయడం గొప్ప వరమని ఎంపీపీ రమాదేవి అన్నారు. బుధవారం మండల పరిష్యత్ కార్యాలయంలో ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీకాలం ముగియడంతో ప్రజాప్రతినిధులను అధికారులు ఘనంగా సన్మానించారు. కేసీఆర్ సర్కారులో ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సహకారంలో మండలాన్ని ఎంతో అభివృద్ధి చేసినట్లు వివరించారు.

కార్యక్రమంలో తాసీల్దార్లు శ్రీనివాసులు, ఎల్లప్ప, ఎంపీడీవో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ మండలంలో..

బాలానగర్, జూలై 3 : మండలంలో పదవీ కాలం ముగిసిన ఎంపీటీసీలను మండల అధికారులు, నాయకులు బుధవారం సన్మానించారు. ఎంపీడీవో సమావేశ మందిరంలో ఎంపీపీ కమల, జెడ్పీటీసీ కల్యాణి, ఎంపీటీసీ లింగూనాయక్, వెంకటయ్య, ప్రదీప్‌గౌడ్, వెంకట్రాములునాయక్, సుగుణ, మల్లేశ్, కోఆప్షన్ సభ్యుడు జమీర్‌పాషా తదితరులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీవో విజయకుమారి, సూపరింటెండెంట్ రాజశేఖర్, ఏపీవో రాజశేఖర్‌రెడ్డి, నాయకులు గోపీనాయక్, మంజూనాయక్, రమేశ్‌నాయక్, తిరుపతినాయక్ పాల్గొన్నారు.

ఎంపీటీలకు సన్మానం

దామరగిద్ద, జూలై 3 : మండలంలోని ఎంపీటీసీల పదవీకాలం ముగియడంతో వారిని బుధవారం ఎంపీపీ బక్క నర్సప్ప శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీధర్, ఎంపీటీసీలు కిషన్‌రావు, నాయకులు నారాయణ, సుభాష్, ఈదప్ప తదితరులు పాల్గొన్నారు.

ఐదేండ్ల పాలన సంతృప్తినిచ్చింది..

నవాబ్‌పేట, జూలై 3 : ప్రజాసేవ చేసే ప్రజాప్రతినిధులకే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని ఎంపీపీ అనంతయ్య పేర్కొన్నారు. ఐదేండ్ల పదవీ కాలం ముగిసిన సందర్భంగా బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతయ్య మాట్లాడుతూ ప్రజలకు ఐదేండ్ల పాటు చేసిన సేవలు సంతృప్తినిచ్చాయన్నారు. అనంతరం ఎంపీపీతోపాటు జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీలను అధికారులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు సన్మానించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు, వైస్‌ఎంపీపీ సంతోష్‌రెడ్డి, తాసీల్దార్ నాన్యానాయక్, ఎంపీడీవో శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యుడు తాహెర్, మాజీ ఎంపీపీ శీనయ్య, ఎంపీటీసీలు తులసీరాంనాయక్, బ్రహ్మానందరెడ్డి, గోపాల్, ఊర్మిలాదేవి, మురళీధర్‌రెడ్డి, జ్యోతి, అరుణశ్రీ, నాయకులు నాగిరెడ్డి, ప్రతాప్, చెన్నయ్య, లక్ష్మయ్య, చందర్‌నాయక్, యాదయ్యయాదవ్, రఘు, రమేశ్, శ్రీను పాల్గొన్నారు.

ప్రజలకు రుణపడి ఉంటాం..

ఊట్కూర్, జూలై 3 : తమను ఎన్నికల్లో ఆదరించిన వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని ఎంపీపీ లక్ష్మి, జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్, ఎంపీటీసీలు అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీటీసీలకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీడీవో ధనుంజయగౌడ్ ఆధ్వర్యంలో ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలను సత్కరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, ఎంపీవో రాజు, సూపరింటెండెంట్ కొండన్న, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు హన్మంతు, కిరణ్, పద్మ, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎంపీటీసీలను సన్మానిస్తున్న జెడ్పీటీసీ

జడ్చర్ల : సన్మానిస్తున్న అధికారులు

అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి

ఎంపీపీని సన్మానిస్తున్న మండల పరిషత్ అధికారులు

మరికల్, జూలై 3 : గ్రామల్లో చేపట్టే పనులు, కార్యాలయాలను అధికారులు నిత్యం పర్యవేక్షించాలని ఎంపీపీ శ్రీకళ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీలు అంజనేయులు, జయమ్మ, దేవేందర్, గోపాల్ తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభలో ప్రస్తావించారు. నిధులు లేకుంటే గ్రామాలను ఎలా అభివృద్ధి చేస్తారని అధికారులను ఎంపీపీ ప్రశ్నించారు. సమావేశం అనంతరం ఎంపీటీసీలను, మాజీ సర్పంచులు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్‌ను అధికారులు ఘనంగా సన్మానించారు. సమావేశంలో పేట జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ సురేఖారెడ్డి, వైస్‌ఎంపీపీ రవికుమార్, తీలేరు సింగిల్‌విండో చైర్మన్ రాజేందర్‌గౌడ్, ఎంపీడీవో పావని, మండల ప్రత్యేక అధికారి నరేందర్ పాల్గొన్నారు.

శివాలయానికి ముస్లిం యువకుడి విరాళం



నగదును అందజేస్తున్న సలీం

మరికల్, జూలై 3 : మండల కేంద్రంలోని పాత కురుమగేరిలో ఉన్న భ్రమరాంబా సమేత మల్లికార్జునస్వామి ఆలయ అభివృద్ధికి సలీం రూ.10వేల విరాళం అందజేశాడు. బుధవారం నగదును వీరశైవ లింగాయత్ సంఘం నాయకులకు సలీం అందజేశాడు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సలీంను సన్మానించారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ నాయకులు జగదీశ్, అయ్యప్ప, వీరన్న, శివప్రసాద్‌తోపాటు గ్రామస్తులు బాలరాజుగౌడ్, శివ తదితరులు పాల్గొన్నారు.

పాడి ఆవులు మృతి

మూసాపేట(అడ్డాకుల), జూలై 3 : మండలంలోని పొన్నకల్‌కు చెందిన చంద్రశేఖర్‌రెడ్డికి 2ఆవులు, రామయ్యకు చెందిన ఒక ఆవును బుధవారం వ్యవసాయ పొలానికి మేతకు తీసుకెళ్లారు. తెగిపడిన విద్యుత్ వైరును గమనించకపోవడంతో ఆవులు గడ్డి మేస్తూ వెళ్లి వైరుకు తగిలి అక్కడికక్కడే మృతిచెందాయి. వీటి విలువ రూ.1.50లక్షల వరకు ఉంటుందని బాధితులు తెలిపారు.

కేసు నమోదు..

మూసాపేట(అడ్డాకుల), జూలై 3 : మండలంలోని పొన్నకల్‌కు చెందిన ఈశ్వర్ వ్యవసాయ పొలంలో ఆవులను కట్టేశాడు. మంగళవారం రాత్రి నుంచి ఆవు కనిపించలేదు. ఎక్కడ వెతికినా కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

మైనార్టీల అభ్యున్నతికి బీఆర్ఎస్ కృషి

- జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య



మొక్కలు నాటుతున్న జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య, విద్యార్థులు

జడ్చర్ల టౌన్, జూలై 3 : కేసీఆర్ ప్రభుత్వం మైనార్టీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి పాటుపడిందని జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య అన్నారు. పట్టణ శివారులోని మైనార్టీ గురుకులాన్ని ఆయన బుధవారం పరిశీలించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వాన్ని మైనార్టీలు ఎన్నటికీ మరువరన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం జకియా, గ్రామకార్యదర్శి ఉదయ్‌కుమార్, మాజీ సర్పంచ్ రాములు, ముడా మాజీ డైరెక్టర్ ఇంతియాజ్, కరాటే శ్రీను, బాలరాజు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

మాట్లాడుతున్న సైబర్‌క్రైం డీఎస్పీ సుదర్శన్‌రెడ్డి

జడ్చర్ల టౌన్, జూలై 3 : సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ విభాగం డీఎస్పీ సుదర్శన్‌రెడ్డి అన్నారు. బుధవారం జడ్చర్లలోని ప్రభుత్వ కోఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలలో సైబర్‌క్రైం విభాగం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. మొబైల్‌లో ఫైనాన్స్ యాప్స్ డౌన్‌లోడ్ చేసుకోవద్దని, గుర్తు తెలియని వ్యక్తులకు ఓటీపీలు చెప్పరాదన్నారు. కార్యక్రమంలో సీఐలు గోపాల్, ఆదిరెడ్డి, ఎస్సై శ్రావణ్, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మోజస్ ఉన్నారు.

హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

మాగనూరు, జూలై 3 : బైక్ నడిపే ప్రతిఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని మాగనూరు ఎస్సై మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ సూచించారు. బుధవారం మాగనూర్ చౌరస్తాలో వాహనాలను తనిఖీ చేశారు.

సీసీ కెమెరాలతో నేరాల అదుపు

మక్తల్, జూలై 3 : సీసీ కెమెరాలతో వల్ల నేరాలను అరికట్టవచ్చని ఎస్సై భాగ్యలక్ష్మీరెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్టణంలో 46 కెమెరాలను వినియోగంలోకి తీసుకొచ్చామన్నారు.

వాహనాల తనిఖీ

భూత్పూర్, జూలై 3 : పట్టణంలో ఎంవీఐ ఆఫీసర్ వాసుదేవరావు బుధవారం వాహనాలను తనిఖీ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్, స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు.

ప్రతి రైతుకూ భరోసా ఇవ్వాలి

మాట్లాడుతున్న జిల్లా సహకార అధికారిణి పద్మజ

మరికల్, జూలై 3 : వ్యవసాయం చేసే ప్రతి రైతుకూ రైతుభరోసా ఇవ్వాలని తీలేరు సింగిల్‌విండో చైర్మన్ రాజేందర్‌గౌడ్ సూచించారు. బుధవారం జిల్లా సహకార బ్యాంక్ అధికారి కోదండరామ్ అధ్యక్షతన తీలేరు సింగిల్‌విండో మహాజన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుభరోసాపై రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏవో శివకుమార్, ఏఈవోలు పరశురాం, భరద్వాజ్, అనిత, సింగిల్‌విండో సీఈవో కృష్ణ, డైరెక్టర్లు రాములు, జయసింహారెడ్డి పాల్గొన్నారు.

సాగు భూములకే రైతుభరోసా ఇవ్వాలి..

దేవరకద్ర, జూలై 3 : సాగు భూముల రైతులకే ప్రభుత్వం రైతుభరోసా వర్తింపజేయాలని పలువురు రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్‌లో చైర్మన్ డోకూర్ నరేందర్‌రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక మహాజన సమావేశం నిర్వహించారు. మండలంలో వివిధ గ్రామాల రైతులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. పదెకరాలలోపు రైతులకు సాయం అందించాలన్నారు. రైతులు తెలిపిన అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా సహకార అధికారి పద్మజ తెలిపారు. కార్యక్రమంలో సీఈవో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రైతుభరోసా నగదు జమ చేయాలి

మక్తల్, జూలై 3 : రైతుల ఖాతాల్లో రైతు భరోసా నగదు వెంటనే జమచేయాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతన్నలను బాగు చేయాలనే లక్ష్యంతో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ వ్యవసాయంపై ఆధారపడిన ప్రతి రైతుకు పెట్టుబడి సాయం అందించాలన్న ఉద్దేశంతో రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు, రైతులకు కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని.. రైతు భరోసా పేరుతో ఎకరాకు రూ.15వేలు జమ చేస్తామని చెప్పి ఇప్పుడు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీ మేరకు వెంటనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేసి రైతులను ఆదుకోవాలని.. లేనిపక్షంలో బీఆర్ఎస్ తరపున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

బాధితులకు న్యాయం చేయాలి

- మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి

బాలానగర్, జూలై 3 : సమస్యల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్లకు వచ్చే వారికి న్యాయం చేయాలని పోలీసులకు ఎస్పీ జానకి సూచించారు. బుధవారం రాజాపూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆమె తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మధ్యవర్తులు, దళారీల ప్రమేయం లేకుండా బాధితులు నేరుగా పోలీసులను ఆశ్రయించాలన్నారు. వాస్తవాలు చెప్పి న్యాయం పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై రవి, సిబ్బంది ఉన్నారు.

రక్తదానం మహాదానం

- పీయూ రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి

పాలమూరు, జూలై 3 : పాలమూరు విశ్వవిద్యాలయంలోని పీజీ కళాశాలలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి పీయూ రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రక్తదానం చేయడం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారినికి కాపాడవచ్చన్నారు. ఆరోగ్యంగా ప్రతిఒక్కరూ మూడు నెలలకోసారి రక్తదానం చేయవచ్చని సూచించారు. అనంతరం పీజీ కాలేజీ ప్రిన్సిపాల్ డా.చంద్రకిరణ్ మాట్లాడుతూ ఉచిత హెల్త్ క్యాంపులో చర్మసంబంధిత వ్యాధులు, కన్ను, ఎముకలు, హృదయం, దంతాలకు సంబంధించిన వ్యాధుల పరీక్షలు నిర్వహించి మందులు అందించారన్నారు. శిబిరంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు వైద్యపరీక్షలను చేయించుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.కృష్ణయ్య, ఎస్వీఎస్ దవాఖాన మేనేజర్ బస్వరాజ్, డాక్టర్లు సాయిచంద్ర, దివ్య, నిఖిల్, శరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'భగీరథ' పనులు పూర్తి చేయాలి

- జెడ్పీ చైర్‌పర్సన్ వనజాగౌడ్

అధికారులతో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ వనజాగౌడ్

నారాయణపేట టౌన్, జూలై 3 : మిషన్ భగీరథ పనులను వెంటనే పూర్తి చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ వనజాగౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలోని జెడ్పీ కార్యాలయంలో జెడ్పీ చైర్‌పర్సన్ అధ్యక్షతన రెండు, నాలుగు, వైస్‌చైర్మన్ సురేఖ అధ్యక్షతన మూడు, నర్వ జెడ్పీటీసీ జ్యోతి అధ్యక్షతన ఐదో స్థాయీ సంఘాల సమావేశం నిర్వహించారు. వన మహోత్సవంలో భాగంగా 12లక్షల మొక్కలను నాటి సంరక్షించాలన్నారు. కేజీబీవీల్లో తాగునీరు, పారిశుధ్య సమస్యలు లేకుండా చూడాలన్నారు. సమావేశంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యులు తాజుద్దీన్, జెడ్పీ ఇన్‌చార్జి సీఈవో రాజేశ్వరి, జెడ్పీటీసీ అంజలి, అశోక్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

నేడు విద్యాసంస్థల బంద్

దేవరకద్ర, జూలై 3 : నీట్‌లో అవకతవకలపై ప్రధాని నరేంద్రమోదీ స్పందించకపోవడాన్ని నిరసిస్తూ గురువారం విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు పీడీఎస్‌యూ జిల్లా కోశాధికారి శివకుమార్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నీట్ ఫలితాల అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. బంద్‌కు అందరూ సహకరించాలని కోరారు.

మాగనూరులో..

మాగనూరు, జూలై 3 : ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘాల పిలుపుమేరకు నేడు రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలను బంద్ చేస్తున్నట్లు మాగనూరు ఎస్ఎఫ్ఐ మండల నాయకుడు నర్సింహులు తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లాడారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

దేవరకద్ర రూరల్(చిన్నచింతకుంట)/భూత్పూర్, జూలై 3 : అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయనున్నట్లు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలను సన్మానించారు. అలాగే భూత్పూర్‌లో 36 మందికి ఎమ్మెల్యే చెక్కులు పంపిణీ చేశారు.

బీసీలకు మంత్రి పదవులివ్వాలి

ధన్వాడ, జూలై 3 : సీఎం రేవంత్‌రెడ్డి మంత్రి వర్గంలో బీసీలకు మూడు మంత్రి పదవులు ఇవ్వాలని తెలంగాణ ముదిరాజ్ యువసేన రాష్ట్ర కార్యదర్శి ఎలిగండ్ల వెంకటేశ్, గున్ముక్ల మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బుధవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. నూతనంగా కేటాయించే మంత్రి పదవుల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని, ముగ్గురు బీసీలకు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం మంత్రివర్గంలో 11 మంది అగ్రవర్ణాలకు చెందిన వారు ఉన్నారని, బీసీలను ప్రభుత్వం విస్మరిస్తున్నదన్నారు.

విత్తనబంతుల వితరణ

పాలమూరు, జూలై 3 : జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ ఒకేషనల్ కళాశాలలో స్టూడెంట్స్ ఫర్ డెవలప్‌మెంట్, రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో బుధవారం విత్తనబంతులను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్‌డీ విభాగ్ కన్వీనర్ మణివర్మ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రకృతిపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మాగనూర్ విద్యార్థులు

మాగనూరు, జూలై 3 : రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు మాగనూరు మండలం నుంచి తొమ్మిది మంది విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎంలు సాయిబాబా, రాజిరెడ్డి బుధవారం తెలిపారు. మాగనూరు ప్రైమరీ స్కూల్ నుంచి యశ్వంత్‌గౌడ్, తిరుమలేశ్, ఉజ్జెల్లి పాఠశాల నుంచి శ్రీలక్ష్మి, భ్రమరాంబిక, అనిత, పవన్‌కుమార్, అర్జున్, ఆంజనేయులు, మణికంఠ.. ఈనెల 11, 12 తేదీల్లో హైదరాబాద్‌లోని హకీంపేట క్రీడా పాఠశాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

వ్యవసాయ కూలీలకు జీవన భృతి ఇవ్వాలి

ఊట్కూర్, జూలై 3 : వ్యవసాయ కూలీలకు రూ.12వేల జీవన భృతిని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి కనకరాయుడు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని పెద్దపొర్లలో ఏఐపీకేఎంఎస్ సభ్యత్వ నమోదును ప్రారంభించారు.

దివ్యాంగుల పింఛన్ పెంచి ఇవ్వాలి

నారాయణపేట టౌన్, జూలై 3 : పింఛన్‌ను పెంచి ఇవ్వాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) జిల్లా అధ్యక్షుడు కాశప్ప, ప్రధాన కార్యదర్శి రాధ డిమాండ్ చేశారు. దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం పట్టణంలోని మున్సిపల్ పార్క్ వద్ద ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు.

టీచర్లను రిలీవ్ చేయాలి

నారాయణపేట రూరల్, జూలై 3 : ఇటీవల బదిలీ అయిన ఎస్‌జీటీ ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని పేట డీఈవో అబ్దుల్‌ఘనికి పీఆర్టీయూటీఎస్ నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు.